క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యం


ఆర్యవైశ్యుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సురేష్

సింగరాయకొండ(మర్రిపూడి): ఆర్యవైశ్యులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని మంత్రి, వైఎస్సార్‌సీపీ కొండపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సింగరాయకొండలోని రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న ఫంక్షన్ హాలులో ఆదివారం రాత్రి జరిగిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి సురేష్ మాట్లాడారు. ఆర్యవైశ్యులు శాంతికాముకులని, సేవా దృక్పథమే వారి ప్రధాన అజెండా అన్నారు. నియోజకవర్గంలో సుమారు 5 వేల మంది ఆర్యవైశ్యులు ఉన్నారని, వారి వ్యాపార భద్రతకు భరోసా ఇస్తానని హామీ ఇచ్చారు. మండలంలో ప్రధానంగా దేవాదాయ భూముల రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, నేను గెలిచిన వెంటనే అయితా రామయ్య శ్రేష్టి సత్రం సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పేద అగ్రవర్ణాల వారికి ఇళ్లపట్టాలు ఇప్పిస్తానన్నారు. సింగరాయకొండ మండలాన్ని ఏ-1 మున్సిపాలిటీగా మారుస్తానని, పార్కులు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులు గజమాలతో మంత్రి సురేష్‌ను ఘనంగా సత్కరించారు. గాదంశెట్టి గుప్తా, గాదంశెట్టి విజయ్, బచ్చు కోటేశ్వరరావు, పి. యోగానంద్, సోమిశెట్టి సురేష్, యేల్చూరి భవాని, ఎంపీటీసీ సోమిశెట్టి వాసవీ, పోకూరి లక్ష్మి, పేటేటి స్వాములు, గంగిశెట్టి రత్తయ్య పాల్గొన్నారు.

హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోండి

కనిగిరి రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు నామినేషన్ పత్రాలు స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో స్వీకరిస్తామని ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్ తెలిపారు. పోటీ చేసే అభ్యర్థులకు ఏమైనా సందేహాలున్నా, సమాచారం కావాల్సి ఉంటే ఈ నెల 15వ తేదీ సోమవారం నుంచి 17వ తేదీ వరకు హెల్ప్ డెస్క్‌ను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

కొండపి(మర్రిపూడి): అగ్నిప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కొండపి అగ్నిమాపక కార్యాలయ అధికారి సీహెచ్ వెంకట్రావు తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ అగ్నిమాపక నియమాలు పాటించాలన్నారు.

ఓటమి భయంతోనే దాడి

● వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ


మాట్లాడుతున్న దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేకనే చంద్రబాబు కూటమి కుట్రతో ఈ దుర్మార్గపు చర్యకు పాల్పడ్డాడని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. సీఎం వైఎస్ జగన్‌పై దాడిని ఖండిస్తూ స్థానిక పార్టీ కార్యాలయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన సభలో డాక్టర్ దద్దాల నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద దాడిని పిరికి పందల చర్యగా అభివర్ణించారు. ప్రజా క్షేత్రంలో జగన్ మోహన్‌రెడ్డిని ఎదుర్కొలేకనే టీడీపీ కూటమి నేతలు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో జగనన్న సైనికులు కోట్లాది మంది ఉన్నారని, వారంతా ఒక్కసారి చప్పట్లు కొడితే ఆ శబ్దానికే టీడీపీ నేతలు దడుచుకొని పోతారని హెచ్చరించారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ టీడీపీ కూటమికి ప్రజాక్షేత్రంలో ధైర్యంగా జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కొనే దమ్ము లేక ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఆ దుష్ట కూటమికి ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగింది దాడి కాదని.. ఇది ముమ్మాటికి హత్యాయత్నం అన్నారు. . జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, జి.బొర్రారెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, శ్రీరాం సతీష్, మోహన్‌రెడ్డి, డాక్టర్ పెరుగ మురళీ కృష్ణా, ఎస్‌కే రహీం, కె లక్ష్మీమోహన్, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, ఎస్‌కే ఖాజా, సిరుప గోవర్ధన్‌రెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మరెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, చింతం శ్రీను, మందాది కృష్ణారెడ్డి, చింతంగుంట్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: సీఎం వైఎస్ జగన్‌పై రాయితో దాడి చేయడాన్ని నిరసిస్తూ నాయకులు ఆదివారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదులు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూడలేకే ప్రతిపక్షాలు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నాయన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, జి.ఆదినారాయణరెడ్డి, మైనార్టీ సంఘ అధ్యక్షుడు షేక్ మౌలాలి, సర్పంచ్ కత్తి రాజారావు, ఎంపీటీసీలు, ఇతర నాయకులు పాల్గొన్నారు.


హనుమంతునిపాడులో నిరసన తెలియజేస్తున్న నేతలు

వెలిగండ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల నుంచి వస్తున్న అపూర్వ ఆదరణను చూసి ఓర్వలేక చంద్రబాబు కుట్ర పన్నారని జెడ్పీటీసీల సంఘ జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి అన్నారు. వెలిగండ్లలో పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఏఎంసీ డైరెక్టర్ బొబ్బా వెంకటరెడ్డి, నాయకులు యెలికె రమణయ్య, సైకం రామకృష్ణారెడ్డి, యెలికె నారాయణ, దాదా సోమయ్య, మారం వెంకటేశ్వరరెడ్డి, మేడం ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పామూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాయితో దాడి చేయడాన్ని పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి దద్దాల మంజుభార్గవి, ఏఎంసీ మాజీ చైర్మన్ సరితారెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామిరెడ్డి ఖండించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్ బాషా నివాసంవద్ద మాట్లాడారు.

జరుగుమల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడికి నిరసనగా వైఎస్సార్‌సీపీ నాయకుడు పిన్నిక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు బత్తిన మనోహర్, సర్పంచ్ కసుకుర్తి పున్నారావు, కసపర్తి శేషారెడ్డి, చుండి సురేష్, దుంపా అనీల్ కుమార్‌రెడ్డి, కొండూరి ప్రశాంతరెడ్డి, చిరికూరపాడు సింగిల్ విండో అధ్యక్షుడు చాగంటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ నేతలు దాడులు చేపించడంపై మొగళ్లూరు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు నిరసన ఆదివారం నిరసన చేపట్టారు. మొగళ్లూరు బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ నేతలు నల్లరిబ్బన్లు ధరించి మానవహారంగా చేరి నిరసన తెలిపారు. గూడూరి అనీల్, ఆవుల తిరుపతిరెడ్డి, పల్నాటి బాస్కర్‌రెడ్డి, ఆవుల నారాయణరెడ్డి, తమ్మినేని శివరామిరెడ్డి, కసిరెడ్డి శ్రీను పాల్గొన్నారు.

పొన్నలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాయితో దాడి చేయడం హేయకరమైన చర్య అని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు అన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డిపై రాయితో జరిగిన దాడిని ఖండిస్తూ నల్ల రిబ్బన్లతో నిరసన ర్యాలీ చేపట్టారు. మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు మన్నెం రవణయ్య, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ అనుమోలు శివయ్య, ముళ్లమూరి వెంకటేశ్వర్లు, కర్నా మస్తాన్ రెడ్డి, చేవూరి పద్మనాభరెడ్డి, కొలనేని మాలకొండయ్య, మెండా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.


వెలిగండ్లలో నల్లరిబ్బన్లతో నిరసన తెలుపుతున్న నేతలు


పామూరులో మాట్లాడుతున్న నాయకులు


జరుగుమల్లిలో కొవ్వొత్తులతో ర్యాలీ


పొన్నలూరులో నల్ల రిబ్బన్లతో నిరసన..

పేదల ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

● కారుమంచిలో పల్లె పల్లెకు సిద్ధం కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సురేష్


కారుమంచిలో పర్యటిస్తున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

టంగుటూరు: ఓటు అనే ఆయుధంతో పేదల ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మండలంలోని కారుమంచిలో ఆదివారం పల్లె పల్లెకు సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంచి చేసే ప్రభుత్వానికి, మోసం చేసే ప్రభుత్వానికి మధ్య ప్రజలు తేడా తెలుసుకోవాలన్నారు. ఎన్నికలకు ముందు హామీలు ఇవ్వడం అధికారంలోకి వస్తే మాట తప్పడం చంద్రబాబు నైజమన్నారు. 2014లో ఎన్నికలకు ముందు ఇచ్చిన ఒక్క హామీని చంద్రబాబు అమలు చేయలేదన్నారు. జగనన్న మాత్రం మేనిఫెస్టోని ఒక బైబుల్, ఖురాన్, భగవతగీతగా భావించి నవరత్నాలను అందులో పొందుపరిచి అందులో చేప్పిన ప్రతీ హామీని తూచా తప్పకుండా కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ అమలు చేసి చూపించారన్నారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలన్నీ నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాకే జమ చేశారని కొనియాడారు. మీ ఇంట్లో మంచి జరిగితేనే ఓటు వేయండని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తొలుత వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆనం సత్యానారాయణరెడ్డి, వైస్ ఎంపీ దగ్గుమాటి సుమన్‌రెడ్డి, తుమ్మా మస్తాన్ బాబు, నీరుకొండ సింగయ్య, చిట్యాల అంకిరెడ్డి, ఇంకొల్లి శ్రీనివాసరెడ్డి, మన్నం శ్రీనివాసులు, పటాన్ జిలాని, షేకు అబ్దుల్లా, దోనేంపూడి జయరావు, ముక్కు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌పై దాడి హేయమైన చర్య

● దోషులను కఠినంగా శిక్షించాలి
● రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ సురేష్



సింగరాయకొండ(మర్రిపూడి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడికి పాల్పడటం హేయమైన చర్య అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం మంత్రి సురేష్ విలేకరులతో మాట్లాడుతూ జగనన్న దాడి ఘటన రాష్ట్రాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యవాదులు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నారని, ఇటువంటి సంఘటనలు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి పెరుగుతున్న జనాదరణ, కూటమి నేతలకు ప్రజల్లో ఆదరణ లేకపోవడంతో ఓర్చుకోలేక ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రజలన్నీ గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ ఘటనపై అత్యున్నత స్థాయి దర్యాప్తు సంస్థతో దర్యాప్తు చేయించాలని, నిజాలు నిగ్గుతేల్చాలని, దోషులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హత్యారాజకీయాలను ఎవరు హర్షించరని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని అన్నారు. విచారణ త్వరగా పూర్తి చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, తన్నీరు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌పై దాడి అమానుషం

సీఎస్‌పురం(పామూరు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాయితో దాడి చేయడం అమానుషమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు అన్నారు. సీఎం జగన్‌పై దాడి వెనుక కుట్ర ఉందన్నారు. ప్రజల్లో జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ఆదరణచూసి ఓర్వలేక టీడీపీ నేతలు దారుణాలకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని చెడగొట్టడం మంచి పద్ధతి కాదన్నారు. సీఎంపై రాళ్ల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్

సింగరాయకొండ(మర్రిపూడి): దేశానికి దిశానిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్‌సీపీ కొండపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కొనియాడారు. సింగరాయకొండ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సెంటర్, పాకల అంబేడ్కర్ నగర్‌లో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో మంత్రి సురేష్ పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు రాచగర్ల పిచ్చయ్య యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, శ్రీశైలం దేవస్థాన బోర్డు సభ్యుడు తన్నీరు ధర్మరాజు, చుక్కా కిరణ్ కుమార్, చొప్పర వెంకన్న, రావూరి ప్రభావతి, పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక ఒంగోలు బస్టాండ్‌లోని విగ్రహానికి వైఎస్సార్ సీపీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి ఉత్సవాల సభ మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కృషి చేశాడన్నారు. అంబేడ్కర్ ఆలోచనా విధానానికి అనుగుణంగా ప్రజలకు సుపరిపాలన అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినవ అంబేడ్కర్ అని కొనియాడారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సమ సమాజ భావనతో భారత రాజ్యాంగాన్ని నిర్మించిన గొప్ప దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అన్నారు. ఏఎంసీ చైర్మన్ సాల్మన్‌రాజు, చైర్మన్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణా, శ్రీరాం సతీష్, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, కె.లక్ష్మీమోహన్, జెడ్పీటీసీల సంఘ అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, వాసవీసత్ర సముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, ఎస్‌కే రహీం, సిరుప గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు చింతం శ్రీను, దేవకి రాజీవ్, జి.అబ్రహం లింకన్, ఎస్‌కే ఖాజా, దాసరి మురళీ, సయ్యద్ రిజ్వానా ఖాలక్, పెన్నా ఏడుకొండలు, నక్కా రామకృష్ణా, పార్టీ పట్టణ, మండల యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, మాలీ యాదవ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, చింతంగుంట్ల కిషోర్, యాకోబు, చిట్టిబాబు, సదానందం, ఆదాం, పలుకూరి భాస్కర్, మండాది కృష్ణారెడ్డి పాల్గొన్నారు. బీటీఏ, దళిత, బహుజన, ఉపాధ్యాయ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు.


పామూరులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు

సీఎస్‌పురం(పామూరు): దళితుల అభ్యున్నతికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కృషి ఎనలేనిదని ఆయన ఆశయసాధనకోసం యువతన నడుం బిగించాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భువనగిరి వెంకటయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. పార్టీ నాయకులు మేకల బాలుయాదవ్, డాక్టర్ గౌస్, యూత్ అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, వై.పెద్దసుబ్బయ్య, దేవరాజ్, సంగిశెట్టి వాసు, ఆలా రామసుబ్బయ్య, వాడా లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

పామూరు: దళితుల అభ్యున్నతికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కృషి ఎనలేనిదని పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డిలు పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ జూనియర్‌కళాశాలవద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోఆప్షన్ నాయబ్‌రసూల్, ఏఎంసీ వైస్ చైర్మన్ చాంద్‌బాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాలసాయికిరణ్, గట్లా విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాసంఘాలు నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.


పాకలలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్, నేతలు

వెలిగండ్ల: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామన తిరుపతిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, నాయకులు కె.వెంకట్రామయ్య, యెలికె నారాయణ, గంజి రవీంద్ర, కొండారెడ్డి పాల్గొన్నారు.


వెలిగండ్ల: నివాళులర్పిస్తున్న తిరుపతిరెడ్డి


పీసీపల్లి: నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ ఓకేరెడ్డి


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ యాదవ్, పార్టీ నేతలు

పీసీపల్లి: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఆదర్శ కాలనీలో అంబేడ్కర్ చిత్రపటానికి జెడ్పీటీసీ ఓకేరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి, బోగాల మాలకొండారెడ్డి, మోహన్, నరసింహం, కొండ్రు నరసింహరావు, చెన్నయ్య బాలకృష్ణ, వేణు, అమర్‌నాథ్, సైదులు పాల్గొన్నారు.

టంగుటూరు: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని బొమ్మల సెంటర్‌లోని స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు, ఆదాయ పన్ను శాఖాధికారి బొడ్డు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, బొట్ల రామారావు, బొడపాటి అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొండపి(మర్రిపూడి): స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడు గర్నిపూడి రమేష్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. మండల కన్వీనర్ అరికట్ల కోటిలింగయ్య, జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, మధు, కొర్నేలు, నజీర్, రమేష్, నాగభూషణం పాల్గొన్నారు. స్థానిక పొగాకు బోర్డులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

పొన్నలూరు: భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నివాళులర్పించారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, పార్టీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు మన్నెం రవణయ్య, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ అనుమోలు శివయ్య, ముళ్లమూరి వెంకటేశ్వర్లు, కర్నా మస్తాన్‌రెడ్డి, చేవూరి పద్మనాభరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


టంగుటూరులో నివాళులర్పిస్తున్న మాదాసి వెంకయ్య, వెంకటేశ్వరరావు


కొండపి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో..

సంక్షేమమే ధ్యేయంగా పాలన


గానుగపెంట ప్రచారంలో దద్దాల నారాయణ యాదవ్, నేతలు

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సంక్షేమమే ధ్యేయంగా ఐదేళ్ల పాలన సాగిందని కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండలంలోని గానుగపెంట, పేరంగుడిపల్లి, చిన ఇర్లపాడు, కంతంవారిపల్లి పంచాయతీల్లోని గ్రామాల్లో ఆదివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ చంద్రబాబు కూటమి ఎన్ని కుట్రలు చేసినా త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు తథ్యమన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందచేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదే నన్నారు. ప్రజలు ఓటు అనే అయుధంతో టీడీపీ కూటమికి బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. రెడ్డి కార్పోరేషన్ చైర్మన్, పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నే మళ్లీ సీఎం కావాలన్నారు. జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వీరం రెడ్డి బ్రహ్మరెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు మాలీ యాదవ్, పిల్లి లక్ష్మీ నారాయణ రెడ్డి, ఎంపీటీసీలు కోటమ్మ, నేలపాటి చిట్టిబాబు, సర్పంచ్‌లు రాయుడు, ముద్దాబాబు, ఆవుల భాస్కర్‌రెడ్డి , సంగు కృష్ణారెడ్డి, ఆవుల కృష్ణారెడ్డి, సంగు వెంకటేశ్వరరెడ్డి, గునపాటి వెంకటేశ్వర్లు, ఆవుల సుబ్బారెడ్డి, భూమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పామూరులో ప్రచారంచేస్తున్న దద్దాల మంజు భార్గవి, నేతలు

పామూరు: సంక్షేమ ప్రదాత వైఎస్.జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకునేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేద్దామని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, ఆయన సతీమణి దద్దాల మంజుభార్గవిలు అన్నారు. మండలంలోని దూబగుంట్ల, బుక్కాపురం పంచాయతీల్లోని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ గంగసాని లక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, ఏయంసీ మాజీ చైర్మన్ వై.ఎం.సరితారెడ్డి, కోఆప్షన్ షేక్.నాయబ్‌రసూల్, ఏయంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా, యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, గట్లా విజయబాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, కందుల శ్రీనివాసరెడ్డి, గోవర్ధన రాధాకృష్ణ, కందుల శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

● మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్


అనంతవరం పంచాయతీ తాళ్లపాలెం నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

టంగుటూరు: గ్రామాల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మండలంలోని అనంతవరం గ్రామంలో ఆదివారం మాట- మంత్రి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని, మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందాయన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగిస్తూ నవరత్నాల్లో పొందుపరిచిన హామీలు, చెప్పని హామీలు 90 శాతం అమలు చేశారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ప్రజలు సమాధి కట్టనున్నారన్నారు. ప్రజల్లో జగనన్నకు వస్తున్న ఆదరణ చూసి ప్రతిపక్షాలు ఓర్చుకోలేక, ఓటమి భయంలో సాక్షాత్తు సీఎం పైనే దాడులకు పాల్పడుతున్నారన్నారు. తొలుత వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ఏపీఎస్ రాజు ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి, అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి 50 మంది చేరిక

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనంతవరం గ్రామ పంచాయతీ పరిధిలోని తాళ్లపాలెం గ్రామానికి ఉప్పిరెట్ల హరిబాబు, కొమ్మూరి సునీల్ కుమార్, దేవిరెడ్డి మురళి నాయుడు, తోట మల్లికార్జున్, తోట శ్రీనివాసనాయుడు, కన్నా శ్రీను, కన్నా వెంకట్రావు, కన్నా వెంకటరెడ్డి, కన్న మురళి తదితరులు తొమ్మిది కుటుంబాలకు చెందిన 50 మందికి మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏపీఎస్ రాజు, తుమ్మా మస్తాన్‌బాబు, సర్పంచి ఉప్పలపాటి శ్రీనివాసరాజు, సొసైటీ డైరెక్టర్ ఉప్పలపాటి నాగరాజు, ఉప్పలపాటి సుబ్బరాజు, ఎంపీటీసీ కసుకుర్తి కోటేశ్వరరావు, వెలగపూడి ఉప సర్పంచి గుంతోటి యానాది, శారీమందిర్ వెంకటేశ్వర్లు, మర్రి భాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకట్రావు, మెండా శ్రీను, గుంతోటి శ్రీను, మిడసల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.